# భగత్ సింగ్ 94వ వర్ధంతి ఘన నివాళులు

**భగత్ సింగ్,రాజ్ గురు,సుఖదేవ్ ఆశయాలను కొనసాగిస్తాం ఏఐఎస్ఎఫ్**

**భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ యాక్ట్ అమలు చేయాలి**

**భగత్ సింగ్ జయంతి మరియు వర్ధంతి లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలి**

స్వర్ణసాగరం సూళ్లూరుపేట మార్చి 23 :

స్వాతంత్ర సమరయోధులు,విప్లవ యువకిశోరులు భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతిని ఆదివారం సూళ్లూరుపేట ఎస్సీ బాలికల హాస్టల్లో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ సూళ్లూరుపేట నియోజకవర్గ కార్యదర్శి తేరే సూర్య మాట్లాడుతూ,భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ల యొక్క పోరాటం స్ఫూర్తితో విద్యార్థి,యువజన సమస్యల పరిష్కారం కొరకు రాజీలేని పోరాటాలు కొనసాగించారు,అతి చిన్న వయసులో వారు దేశ సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన రియల్ హీరోలని కొనియాడారు,స్వేచ్ఛ స్వాతంత్రం,ప్రజాస్వామ్యం,లౌకికవాద పరిరక్షణ కొరకు అనేక మంది ప్రాణత్యాగాలు చేసిన వారిలో భగత్ సింగ్,రాజ్ గురు,సుఖదేవ్ లను స్మరిస్తూ,కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం వారి రాజకీయ స్వలాభం కోసం కుల, మతాలలో అన్యోన్యత లేకుండా విద్వేషాలను రెచ్చగొడుతూ పబ్బం గడుపుతున్నారని కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు,యువత భవిష్యత్ తరాల కోసం నాడు స్వతంత్ర ఉద్యమంలో తన ప్రాణాలను సైతం పణంగా పెట్టి పోరాడిన మహనీయులు అమరులైన చరిత్ర కలిగిన దేశంలో,నేడు ప్రభుత్వ సంస్థలను సైతం ప్రైవేట్ కరణ చేస్తూ యువత యొక్క శ్రమను కార్పొరేట్ రంగాలకు దోచుకుంటున్న తమ ప్రభుత్వానికి ఏం పట్టలేదన్నట్టు చోద్యం చూస్తూ కుట్రలను ప్రోత్సహిస్తున్న కేంద్ర ప్రభుత్వం బిజెపి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని ధ్వజమెత్తిన ఏఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నేతల,దేశానికి వెన్నెముక లాంటి రైతులను సైతం ఆందోళన బాట పట్టించిన ఘన చరిత్ర హీనుడుగా బిజెపి ప్రధానమంత్రి నరేంద్ర మోడీకే దక్కుతుందన్నారు,నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టడానికి భగత్ సింగ్,రాజ్ గురు,సుఖదేవ్ యొక్క పోరాట స్ఫూర్తితో విద్యార్థులను తీర్చిదిద్ది పోరాటాలకు సిద్ధమవుతామని పేర్కొన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భగత్ సింగ్ జయంతి మరియు వర్ధంతిలను అధికారికంగా జరపాలి,భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సభాముఖంగా కోరిన విద్యార్థి సంఘ నాయకుడు ఏఐఎస్ఎఫ్ తేరే సూర్య.



## శభాష్ కొవ్వూరు రూరల్ ఎస్ ఐ.




కొవ్వూరు, స్వర్ణ సాగరం

రాజమండ్రి రూరల్ లో జరిగిన డబుల్ మర్డర్ కేసులో నిందితుడు పరారౌవుతున్న సమయంలో ముళ్ళ కంచెలలో పరిగెడుతూ నిందితుడిని అదుపులోకి తీసుకుంటున్న సందర్భంలో నిందితుడి నుంచి ప్రతిఘటన ఎదురైంది. స్వల్పగాయాలైనప్పటికీ కర్తవ్య నిర్వహణలో ధైర్యసాహసాలు చూపించి నిందితుడ్ని అదుపులోకి తీసుకున్న కొవ్వూరు రూరల్ ఎస్ఐ శ్రీహరి

## మడకశిర హంద్రీనీవా బైపాస్ కెనాల్ ని వెంటనే ప్రారంభించాలి



**-ఆనంద రంగారెడ్డి శ్రీ సత్య సాయి జిల్లా అధికార ప్రతినిధి మాజీ ఎడీసీసీ బ్యాంక్ జిల్లా ఉపాధ్యక్షులు**

మడకశిర స్వర్ణ సాగరం మార్చి 23

ఏపీ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో అనంతపురం నగరం బి.జి.ఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన ఉమ్మడి అనంతపురం జిల్లా అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం జరిగిన సందర్భంగా సాగునీటి ప్రాజెక్టులు విభజన హామీలు గురించి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మరియు అనంతపురం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ మాజీ ఉపాధ్యక్షులు ఆనంద రంగారెడ్డి ప్రసంగిస్తూ ప్రస్తుతం ఉన్న హంద్రీనీవా మడకశిర బ్రాంచ్ కెనాల్ వెడల్పు చేయాలని గత ప్రభుత్వంలో మంజూరు చేసిన మడకశిర బైపాస్ కెనాల్ వెంటనే చేపట్టాలని ఈ సమావేశ తీర్మానాల్లో చేర్చి డిమాండ్ చేయాలని కోరారు. అనంతపురం జిల్లాలో కళ్యాణ్ దుర్గం రాయదుర్గం ప్రాంతాల్లో మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేయాలని పెనుకొండలో అర్ధాంతరంగా నిలిపివేసిన ప్రభుత్వ మెడికల్ కాలేజ్ పనులను వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తీర్మానం చేయాలని కోరారు. ఉమ్మడి అనంతపురం జిల్లా పరిసర జిల్లాల్లో ఐదేసి మెడికల్ కళాశాలలో ఉన్న విషయాన్ని ఈ సందర్భంగా ఉదాహరించారు. ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో ఆనాటి ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ రాజ్యసభలో ప్రకటించిన విధంగా ఒరిస్సాలోని కలహండి బోలంగిర్ కోరాపుట్ ప్రత్యేక ప్యాకేజీ మరియు ఉత్తర్ ప్రదేశ్ మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు ప్రకటించిన బుందేల?ండ్ తరహా ప్యాకేజీ కోసం కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని సంస్థ ద్వారా ప్రాజెక్టు రూపకల్పనకు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

## కాళ్లేప్ప మరణం వైసిపి పార్టీకి తీరని లోటు



గుడిపాల స్వర్ణసాగరం మార్చి 23

గుడిపాల మండలంలోని 189 కొత్తపల్లికి చెందిన వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు కాళ్లేప్ప ఇటీవల అనారోగ్యంతో మరణించారు ఈ సందర్భంగా ఆదివారం స్వగృహం నందు పెద్దకర్మ కార్యక్రమాలు నిర్వహించారు కార్యక్రమానికి చిత్తూరు వైసిపి ఇన్చార్జి విజయానంద రెడ్డి హాజరయ్యారు సందర్భంగా కాళ్లేప్ప చిత్రపటానికి పూలు చల్లి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కాళ్లేప్పని కోల్పోవడం మండలంలో పార్టీకి తీరని లోటు అని ఆయన కుటుంబానికి పార్టీ తరపున ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు కార్యక్రమంలో ఎంపీపీ ప్రసాద్ రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు ప్రకాష్ రజనీకాంత్ సుధాకర్ నాయుడు రాజా కారుమేఘం సంపత్ కుమార్ కె పి శ్రీధర్ అన్ను శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘ బడ్జెట్ మరియు సర్వసభ్య సమావేశం



**కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్**

కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 23

కనిగిరి పురపాలక సంఘం కార్యాలయంలో పురపాలక సంఘ బడ్జెట్ సమావేశం మరియు సర్వసభ్య సమావేశం సోమవారం ఉదయం11.00గంటలకు జరుగుతుందని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ఆదివారం ఒక ప్రకటన తెలిపారు.ఈసమావేశమునకు కనిగిరి శాసనసభ్యులు మరియు పురపాలక ఎక్స్ అఫీషియో సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొనుదురు.కావున ఈ సమావేశమునకు గౌరవ కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

## పేద ప్రజల పక్షాన నిలబడిన ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

**మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు**

**మడకశిర తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్**

**మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి**

మడకశిర స్వర్ణ సాగరం మార్చి 23

మడకశిర పట్టణం ఆర్ అండ్ బి విశ్రాంతి భవనం నందు మడకశిర నియోజకవర్గ లో ఉన్న సిఎంఆర్ఎఫ్ చెక్కుల లబ్ధిదారులకు 18 లక్షలు 38 మందికి పంపిణీ చేయడం జరిగింది. ఆర్థిక పరిస్థితులు బాగాలేక ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని బిల్లులను సిఎంఆర్ఎఫ్ బిల్లులకు అర్జీలు పెట్టుకున్న వారికి సకాలంలో వారికి చెక్కులు మంజూరు చేయించి పంపిణీ చేయడం జరిగింది. మడకశిర నియోజకవర్గంలో గత వైసిపి ప్రభుత్వ హయాంలో సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ ఏ ఒక్కరికి ఇచ్చిన దాఖలాలు లేవు. మంజూరు అయ్యి వచ్చిన సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ విషయంలో కూడా అవినీతి జరగడం నియోజక వర్గంలో ఉన్న ప్రజలందరికీ తెలిసిన విషయమే. కూటమి ప్రభుత్వ హాయంలో లబ్ధిదారులకు కళ్ళలో ఆనందం చూసే విధంగా పరిపాలన మడకశిర నియోజకవర్గంలో అందిస్తూ వారి పక్షాన ఎమ్మెల్యే నిలవడం జరుగుతా ఉంది. సిఎంఆర్ఎఫ్ చెక్కులు తీసుకున్న లబ్ధిదారుల




ఒదరూ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు కి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి సకాలంలో చెక్కులు వచ్చినందుకు ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి , అన్ని మండల కన్వీనర్లు, జడ్పిటిసి సభ్యులు, కౌన్సిలర్లు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

## ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర



కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 23

కనిగిరిలోని అమరావతి గ్రౌండ్స్ లో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు.వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే పరిశీలించి కంటి పరీక్షల కోసం ఉదయాన్నే వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించి వారి యొక్క యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.తద్వారా వృద్ధులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## “ఇఫ్తార్ విందులో” పాల్గొన్న మాజీ మంత్రి కాకాణి



ముత్తుకూరు స్వర్ణ సాగరం మార్చి 23

మాజీ మంత్రి వైఎస్ఆర్సిపి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కాకాణిరెడ్డి ఆదివారం ముత్తుకూరు మండల కేంద్రంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు మాజీ మంత్రిని ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింల అభ్యున్నతికి సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించడంతోపాటువైఎస్ఆర్సిపి పాలనలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముస్లిం సంక్షేమానికి ఎనలేని కృషి చేసినట్లు తెలిపారు. తమ ప్రభుత్వ పాలనలో ముస్లిం స్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మించి అభివృద్ధి పనులు చేసినట్లు ఆయన తెలిపారు ముత్తుకూరులో ట్రాఫిక్ సమస్యలు తొలగించి అన్ని వైపులా సిమెంట్ రోడ్లు నిర్మించినట్లు చెప్పారు. మౌలిక వసతులు కల్పించేందుకు రూ 50 కోట్లకు ఖర్చు చేసినట్లు వివరించారు. ఏ అవసరం వచ్చిన తాను అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు రంజాన్ పండుగను ముస్లిం కుటుంబాలు ఆనందంగా జరుపుకోవాలని కోరారు

ఇఫ్తార్ విందుకు తన ఆహ్వానించిన ముస్లిం సోదరులకు యువతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గానైజింగ్ సెక్రటరీ మేఘాల దేవి ని మర్యాద పూర్వకంగా కలిసిన కాకినాడ డిప్యూటీ కలెక్టర్ రత్నమణి

కొయ్యలగూడెం స్వర్ణ సాగరం



కాకినాడ డిప్యూటీ కలెక్టర్ రత్నమణి టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘలాదేవిని కొయ్యలగూడెంలో ఆమె నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు గతంలో కొయ్యలగూడెం తాసిల్దార్ కార్యాలయంలో రత్నమణి ఉద్యోగ బాధ్యతలు నిర్వహించడం జరిగిందని టిడిపి పార్టీలో ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి మార్గం చూపిస్తూన్న మేఘాలదేవి పై ఉన్న అభిమానంతో ఆమెను కలుసుకోవడానికి రావడం జరిగిందని ఆమె పేర్కొన్నారు విధి నిర్వహణలో అంచెలంచెలుగా ప్రమోషన్లు తీసుకుంటూ ప్రస్తుతం కాకినాడ డిప్యూటీ కలెక్టర్ గ విధులు నిర్వహిస్తున్నట్లు రత్నమణి తెలిపారు.

## ప్రజా దర్భార్ అర్జీలు త్వరిత గతిన పరిష్కరించాలి

**తహసీల్దార్ శివ శంకర్**

కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 23



కనిగిరి ఎంపీడీఓ కార్యాలయం నందు కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అధ్యతన,జరిగిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో రెవిన్యూ సమస్యలు మీద వచ్చిన ఆర్జీలు లను 3 రోజులలో పరిష్కరించాలని కనిగిరి తహసీల్దార్ శివ శంకర్ తెలిపారు.అలా పరిష్క రించలేని అర్జీలకు సదరు అర్జిదారులకి ఎండార్స్మెంట్ ద్వారా తెలియపరచాలని విఆర్వోలను అదేశించడమైనది.ఈ కార్యక్రమంలో విఆర్వో లు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన మోరుబాగల్ గ్రామానికి చెందిన దళిత యువ నాయకుడు యంజారప్ప

గుడిబండ స్వర్ణ సాగరం మార్చి 23

భారతీయ అంబేద్కర్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు పిటిఎం శివప్రసాద్ వారి ఆధ్వర్యంలో ఈరోజు ఆదివారం నాడు గుంటూరులోని హెూటల్ సింధూరిలో జరిగిన రాష్ట్ర కమిటీ నియామకంలో భాగంగా ఉలగనాథన్ గణపతి ని భారతీయ అంబేద్కర్ సేన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగినది. ఈ రాష్ట్ర కమిటీలో దాదాపుగా 36 మంది సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీలో గుడిబండ మండలం మోరుబాగల్ గ్రామానికి చెందిన దళిత యువ నాయకుడు బి .ఎం యంజారప్పను భారతీయ అంబేద్కర్ సేన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగినది. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని బాస్ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు రాష్ట్ర అధ్యక్షులు చేతులమీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. యంజారప్ప మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ లో నాపై నమ్మకముంచి నన్ను అంబేద్కర్ సేన రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకొన్న బాస్ వ్యవస్థాపక అధ్యక్షులు పిటిఎం శివప్రసాద్ కు మరియు రాష్ట్ర అధ్యక్షులు గణపతి వాళ్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు. బాస్ కేంద్ర కమిటీ మరియు రాష్ట్ర కమిటీల సూచనల మేరకు పూలే,పెరి యార్, అంబేద్కర్ ఆశయాల సాధనకు మరియు కుల



నిర్మూలన,స్టేట్ సోషలిజం అనే లక్ష్యంగా పనిచేస్తానని, సాంస్కృతిక విప్లవం రాజ్యాధికారం మన మార్గం అని. దేశంలో ఇంకా బహుజనలకు జరిగే హత్యలు అత్యాచారాలు మానప్రాణాలతో తమ ఆస్తులకు రక్షణ లేని సమాజాన్ని చూసి తను ఎంతో మనోవేదన చెంది ఈ సమాజంలో మార్పులు తీసుకురావాలని తలంపులో ఒక కొత్త వరవడితో ముందుకెళ్లాలని ఈ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది అని ఎంజారప్ప తెలియజేశారు.

# కనిగిరిలో మౌలిక వసతుల కల్పనకు కృషి



## మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 23

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని 14, 19వ వార్డులలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.28 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్లను మున్సిపల్ చైర్మన్ ఆదివారం పరిశీలించారు. సీసీ రోడ్ల నిర్మాణ పనులను నాణ్యతగా చేపట్టాలని సంబంధిత కాంట్రాక్టర్లను ఆయన ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణం లేని చోట్ల వాటి నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సహకారంతో పట్టణ ప్రజలకు అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జీవి ఎస్ ఎస్ సంస్థ ఆధ్వర్యంలో తేనె పెట్టెలు మరియు పరికరములు పంపిణీ

పోలవరం/ (స్వర్ణ సాగరం ):

పోలవరం మండలం రెడ్డి కుంకాల గ్రామంలో శనివారం జివి ఎస్ ఎస్ ఎస్ (గిరిజన వికాస్ స్వచ్ఛంద సేవా సంస్థ) వారి ఆధ్వర్యంలో తేనె పెట్టెలు మరియు పరికరములు 31 మంది గిరిజన రైతులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీ ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు పాల్గొని లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇలాంటి చక్కని అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని కోరారు సంస్థ డైరెక్టర్ మూర్తి మాట్లాడుతూ ఈ సంస్థ ద్వారా గిరిజనులకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని అందులో భాగంగానే ఈ మారుమూల ప్రాంతాన్ని ఎంపిక చేసుకొని గిరిజనులను ఆర్థికంగా అభివృద్ధి చేయాలని ఉద్దేశంతో లబ్ధిదారులకు గత నెలలో ట్రైనింగ్ ఇచ్చి వారికి తేనె పెట్టెలు పరికరములు ఇవ్వడం జరిగిందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు ఈ సంస్థ ద్వారా గిరిజనులను అభివృద్ధి చేయటానికి గిరిజనుల సహకరిస్తే తమ వంతు ఎల్లవేళలా కృషి చేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని తెలిపారు ఈ కార్యక్రమానికి ఐటీడీఏ హార్టికల్చర్ ఆఫీసర్



శ్రీనివాస్ ఏపీ ఎస్టి సెల్ కార్యదర్శి సున్నం నాగేశ్వరరావు పోలవరం జడ్పిటిసి హేమ కుమారి ఏపీ స్టేట్ టిడిపి ఎస్టి సెల్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ కుర్సం దుర్గారావు, సర్పంచ్ గంగాదేవి జనసేన నాయకులు కోటం లక్ష్మణరావు కరకం పోతురాజు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఐపీఎల్ లో బెట్టింగులకు పాలు పెడితే కఠిన చర్యలు



## ఐరాల ఎస్ ఐ నర్సింహులు

ఐరాల,మార్చ్ 23 స్వర్ణ సాగరం

శనివారం రాత్రి నుంచి ప్రారంభం అయిన ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్లకు ఎవరైనా బెట్టింగ్ లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై నర్సింహులు హెచ్చరించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రికెట్ అభిమానులు ఆటను చూసి ఆనందించాలి తప్ప బెట్టింగులు వేసుకొని డబ్బులు పోగొట్టుకొని జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. డబ్బులు బెట్టింగులు పోగొట్టుకుని చేసేది ఏమీ లేక అప్పులు పాలై ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు. అలాగే మీ తల్లిదండ్రులు మీ పైన పెట్టుకుని జీవిస్తున్న ఆశలను అడియాసలు చేయకూడదన్నారు. కుటుంబాల సభ్యులతో స్నేహితులతో కలిసి క్రికెట్ ఆటను చూసి ఆనందించాలి. బెట్టింగులు వేసుకుని చెడిపోవద్దని నేటి యువత కు ఒక దిశ నిర్దేశం చేశారు.

# దళితులపై దాడులు అరికట్టాలి



## దూషించిన సోమిశెట్టి గణేష్ ని అరెస్టు చేయాలి

## ఎస్పీకి ఫిర్యాదు ఇచ్చిన ఎమ్మార్పీఎస్ నాయకులు!

నల్లజర్ల మార్చి 22 స్వర్ణ సాగరం

రాష్ట్రంలో దళితులపై దాడులు చేస్తే సహించేది లేదని తూర్పుగోదావరి జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు హెచ్చరించారు. శనివారం సాయంత్రం నల్లజర్ల పోలీస్ స్టేషన్లో జిల్లా ఎస్పీ ఎన్బీఎం మురళీకృష్ణకు కులం పేరుతో దూషించిన అనంతపల్లి గ్రామవాసి సోమిశెట్టి గణేష్, పోతవరం గ్రామానికి చెందిన చింత నాగేంద్ర లపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా గోపాలపురం నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజుకి వినతి పత్రం అందించగా జాతిని తిట్టిన వారు ఎవరైనా ఉపేక్షించెదలేదని దూషించిన వ్యక్తి పై కఠిన చర్యలు తీసుకోమని సీఐ రాంబాబుకి ఆదేశాలు జారీ చేశారు మాదికుల ఐక్యత వర్ధిల్లాలని పోలీస్ స్టేషన్ ఎదురుగా నినాదాలు చేపట్టారు ఈ కార్యక్రమంలో మాదిగ రక్షణ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కండెల్లి శేఖర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాకర్లమూడి రాజేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు మద్రి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి చెట్టే శ్రీను వాసరావు, గోపాలపురం నియోజకవర్గం అధ్యక్షులు ఒరిగేటి అనిల్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గెరా శ్రీను, మోదుగ సుబ్బారావు, రాచర్ల రాంబాబు, ఏపీ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మద్రి శోభన్ బాబు, ఉపాధ్యక్షులు తానిగడప సిద్దు, ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మాదిగ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫారమ్ పాండ్ (సేద్యపు నీటి కుంట) ఇంకుడు గుంతలు శంకుస్థాపన చేసిన పోలవరం శాసనసభ్యులు

పోలవరం/టీ నరసాపురం (స్వర్ణ సాగరం )



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఎంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపుదిద్దుకున్న సేద్యపు నీటి కుంట కార్యక్రమాన్ని ఈరోజు ఏలూరు జిల్లా/టీ నరసాపురం మండలంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గడ్డమునుగు రవి. మండల ప్రెసిడెంట్ అడపా నాగరాజు, మండల తాసిల్దారు, రెవిన్యూ సిబ్బంది,ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు ఎన్ఆర్జిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి అక్రమాలు తేలేనా?...

## రూ 11.90 కోట్లు ఉపాధి నిధుల్లో దాచుకున్నదెంత?

## గోప్యంగా నిర్వహించిన గ్రామసభలపై అనుమానాలు.

పెళ్లకూరు స్వర్ణసాగరం మార్చ్ 23.



గ్రామీణ ప్రాంతాల్లో వలసలు నివారించేందుకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద సొంత ప్రాంతాల్లో పని కల్పించి పేదలకు జీవనోపాధికి అవకాశం ఉండేలా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల్లో ఎన్నో అక్రమాలు, మరెన్నో అవకతవకలు చోటుచేసుకున్నట్లు బాహాటకంగా విమర్శలు గుప్పుమంటున్నాయి. మండలంలోని 24 పంచాయతీలలో మొత్తం 9876 జాబ్ కార్డులు ఉన్నాయి. 2023-24లో 637 పనులకు సంబంధించి ఉపాధి హామీ కూలీలకు రూ 11,70,67,496 నిధులు, మెటీరియల్ క్రింద రూ 19,69,078నిధులు మొత్తం రూ 11,90,36,574 వేతనాలు చెల్లించినట్లు ఉపాధి లెక్కలు చెబుతున్నాయి. అయితే 2024 నవంబర్ మాసం నుండి మూడు నెలల పాటు కురిసిన భారీ వర్షాలకు చెరువుల్లో చేసిన పూడికతీత ఫారం పాండ్స్ పనుల్లో మట్టి చేరడం వల్ల ప్రస్తుతం స్పష్టమైన కొలతలు నమోదు చేసుకునే అవకాశం లేదు. కానీ ప్రస్తుతం జి ఆర్ పి లో గ్రామాల్లో చేపట్టిన ఉపాధి హామీ పనులపై పూర్తిస్థాయి తనిఖీలు చేపట్టి నివేదిక సిద్ధం చేయాల్సి ఉంది. అయితే ప్రతి చోట నిధులు దుర్వినియోగం అయినట్లు తెలుస్తుంది..

### నిబంధనలకు తూట్లు......

ప్రభుత్వ నిబంధనల ప్రకారం జాబ్ కార్డు కలిగి ఉన్న ఉపాధి కూలీలందరూ ఏడాదికి ఒక్కొక్కరు 100 రోజులు పని దినాలు పూర్తిచేసుకుని రోజుకు 300 రూపాయలు వేతనం పొందేలా అవకాశం కల్పించాలి. పని ప్రదేశంలో వడగల్పులకు గురికాకుండా టార్పాలిన్ పట్టాలతో తాత్కాలికంగా నీడను ఏర్పాటు చేయాలి. తాగునీరు మెడికల్ కిట్లు అందుబాటులో ఉండాలి. కానీ ఎండలు విపరీతంగా మండుతున్న పనులు చేసే కూలీల ఆరోగ్యంపై అటు అధికారులు ఇటు సిబ్బందికి ఏ మాత్రం పట్టదు అన్నట్లుగా వ్యవహరిస్తూ నిబంధనలు పట్టించుకోవడం లేదు.

### పలువురు ఫీల్డ్ అసిస్టెంట్ లపై కూటమినేతల కన్నెర్ర........

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఫీల్డ్ అసిస్టెంట్ పై కన్నెర్రా చేయడం విశేషం ఈ క్రమంలోనే చెన్నప్ప నాయుడుపేట నెలబల్లి తాల్వాయిపాడు, అర్ధమాల, బంగారంపేట, మమ్మారెడ్డిగుంట, పుల్లూరు, చింతపూడి తదితర గ్రామాల్లో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లను నిర్దాక్షిణ్యంగా తొలగించి అధికార పార్టీకి అనుకూలమైన వారిని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. అయితే ఉపాధి పనుల్లో అవినీతి అక్రమాలకు కూటమినేతలు కొత్తగా ఏర్పాటు చేసిన వారిని తప్పించి తొలగించిన వారిపై నెపమోపే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.



### అధికారులు మందలించినా......

ఉపాధి హామీ పనుల్లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై స్థానికులు జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం వల్ల జిల్లా ఉన్నతాధికారులు ఆ శాఖ ఏపీఓను పలుమార్లు సస్పెండ్ చేసిన, మందలించిన పనితీరు మార్చుకోలేదని పలువురు క్షేత్ర సహాయకులే బాహాటకంగా విమర్శలు చేస్తున్నారు. ఏపీవో అతి త్వరలో ఉద్యోగ విరమణ చేస్తున్నందున ఉన్నతాధికారులు కూడా పూర్తిస్థాయిలో మందలించడం లేదని తెలుస్తుంది. గ్రామసభలు ఏర్పాటు చేసి రైతులకు వ్యవసాయ కూలీలకు ప్రయోజనకరంగా పనులు ఎంపిక చేపట్టాల్సినప్పటికీ పంచాయితీ తీర్మానాలు లేకుండా పనులు ఎంపిక చేసి నిబంధనలకు విరుద్ధంగా పనులు చేయడంపై తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామసభల నిర్వహణపై ఆయా గ్రామాల్లో ఎలాంటి సమాచారం లేకుండా అనుకూలమైన వారితో తూతో మంత్రంగా గ్రామసభలు నిర్వహించి అవినీతి అక్రమాలను బహిర్గతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. ఈ క్రమంలోనే గత పది రోజులుగా జి ఆర్ పి లో ఆడిట్ కొనసాగించినప్పటికీ ఎక్కడ కూడా మీడియా కంట పడకుండా గోపిక పాటించడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. త్వరలో జరగబోవు ప్రజావేదికలో జిల్లా ఉన్నతాధికారులు ఎంతవరకు అవినీతిని వెలికి తీస్తారో చూడా లంటూ స్థానికులు ఎదురుచూస్తున్నారు. ఈ విషయమై డ్రామా ఏపీడి వరప్రసాద్ను వివరణ కోరగా త్వరలో జరగబోయే ప్రజావేదికలో జిల్లా పిడి దృష్టికి ఇక్కడ సమస్యలను తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

